

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - పోడూరు

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నేత పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సునీతకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థికి ఆహారపు ఖర్చు రూ.10 ఇవ్వాలని, హైస్కూల్ విద్యార్థులకు రూ.15 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక వంటమనిషికి వేతనం రూ.10 వేలు ఇవ్వాలన్నారు. వంట వద్దకు కాటన్ వస్త్రాలు ఇవ్వాలని తెలిపారు. గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే ఇవ్వాలన్నారు. వంట సామగ్రికి రుణాలు ఇప్పించాలన్నారు. వీరికి ఇన్సూరెన్స్ ఏర్పాటు కల్పించాలన్నారు. వీరిపై వేధింపులు ఆపాలని, ఆయాలకు వేతనం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.పార్వతి, జి.సావిత్రి, సిహెచ్.రంగమ్మ, పి.కాశీన్నపూర్ణ, ఎస్.నాగమణి, ఎం.మంగాదేవి, కె.నాగకోటేశ్వరి, జి.మరియమ్మ పాల్గొన్నారు.

మద్యంలో సగం వాటా మాకే..!

మద్యం దుకాణాలపై గుత్తాధిపత్యం కోసం ప్రజాప్రతినిధులు ప్లాన్
లాటరీ ఎవరేయాలో సైతం వారే నిర్ణయిస్తారట
రెండు జిల్లాల్లో దాదాపు 400 వరకూ మద్యం దుకాణాలకు అవకాశం
లాటరీలో ఎక్కువ మంది పాల్గొనకుండా చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి
లాటరీలో పాల్గొనాలనుకునే వ్యాపారులను గుర్తించి ముందుగానే ఫోన్లు
డెల్టాలోని ఓ ప్రజాప్రతినిధి కుమారుడు నిర్వాకంపై సర్వత్రా చర్చ



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

మద్యం పాలసీని మార్పు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో మద్యం దుకాణాలపై గుత్తాధిపత్యం కోసం ప్రజాప్రతినిధులు ప్రణాళికలు రచిస్తున్నారు. మద్యం దుకాణం ఎవరు దక్కించుకున్నా సగంవాటా తమకు ఇవ్వాల్సిందేనంటూ ఇప్పటి నుంచే హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. డెల్టాలోని ఓ ప్రజాప్రతినిధి కుమారుడు కొంతమంది వ్యాపారులకు ముందుగానే ఫోన్ చేయడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రతిచోటా ఇదేవిధంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన మంత్రి మండలి సమావేశంలో గత ప్రభుత్వం అనుసరించిన మద్యం పాలసీని మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటి వరకూ ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం అమ్మకాలు సాగాయి. ఇక నుంచి మద్యం దుకాణాలను లాటరీ పద్ధతిలో కేటాయించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అక్టోబర్ 15వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు స్పష్టం చేసింది. దీంతో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మద్యం దుకాణాలు తమ కనుసన్నల్లో నడిచేలా వ్యూహాలు రచిస్తున్నారని సమాచారం. గతంలో లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించినప్పుడు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 473 మద్యం దుకాణాలు ఉండేవి. జిల్లాల విభజన జరగడంతో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలోని 47 మండలాల పరిధిలో 400కుపైగా మద్యం దుకాణాలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. రెండు జిల్లాల్లో 14 నియోజకవర్గాలు ఉండగా తక్కువగా లెక్కించినా నియోజకవర్గ పరిధిలో 30 మద్యం దుకాణాలు ఏర్పాటు కానున్నట్లు అంచనా వేస్తున్నారు. మద్యం దుకాణాలపై ఆధిపత్యం తెచ్చుకుంటే ఐదేళ్లపాటు భారీగా సొమ్ము దండుకోవచ్చునని ప్రజాప్రతినిధులు ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.

లాటరీలోనూ సిండికేట్ విధానానికి ప్లాన్

కొత్త మద్యం పాలసీ ప్రకారం లాటరీ విధానంలో మద్యం దుకాణాల కేటాయింపు ఉంటుంది. లాటరీలో పాల్గొనేవారు రూ.రెండు లక్షలు నాన్ రిఫండబుల్ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. లాటరీలో దుకాణం దక్కినా, దక్కకపోయినా ఆ సొమ్ము తిరిగివ్వరు. లాటరీలో ఎంత ఎక్కువమంది పాల్గొంటే అంత పెద్దమొత్తంలో సొమ్ము ప్రభుత్వానికి లభిస్తుంది. దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులకు కాలపరిమితి రెండేళ్లు ఉంటుంది. లైసెన్స్ ఫీజు కింద ఏడాదికి రూ.50 లక్షల నుంచి రూ.85 లక్షల వరకూ ఉండనుంది. జనాభా ప్రాతిపదికన దుకాణాల కేటాయింపు జరగనుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం త్వరలో విడుదల చేయనుంది. లాటరీలో ఎక్కువ మంది పాల్గొనకుండా సిండికేట్ విధానానికి ప్రజాప్రతినిధులు ప్రణాళికలు వేస్తున్నట్లు సమాచారం. మద్యం దుకాణాల లాటరీలో పాల్గొనాలని ఆలోచిస్తున్న వ్యాపారులను ముందుగానే గుర్తించి ప్రజాప్రతినిధులు వారికి తమ అనుయాయులతో ఫోన్లు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. దుకాణం ఎవరు దక్కించుకున్నా వ్యాపారంలో 50 శాతం తమకు ఇవ్వాలని వ్యాపారులకు ముందుగానే చెబుతున్నట్లు తెలిసింది. లేకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నట్లు చర్చ సాగుతోంది. ప్రజాప్రతినిధులు సిండికేట్ విధానంతో ముందుకు సాగితే లాటరీలో పాల్గొనే వారి సంఖ్య తగ్గిపోతుంది. దీంతో ప్రభుత్వానికి నాన్ రిఫండబుల్ ఫండ్ కింద వచ్చే ఆదాయానికి భారీగా గండిపడనుంది. గౌడ్ సామాజిక తరగతికి పదిశాతం దుకాణాలను కేటాయించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఆ దుకాణాలు సైతం ఎవరికి రావాలో ప్రజాప్రతినిధులే నిర్ణయిస్తున్నట్లు చర్చ సాగుతోంది. మద్యం దుకాణాల ఆదాయంలో 50 శాతం ప్రజాప్రతినిధులకు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వ్యాపారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అబ్కారీ అధికారులు సైతం ప్రజాప్రతినిధుల ప్రణాళికలకు వంత పాడుతున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే ప్రభుత్వ ఆదాయానికి గండిపడటంతోపాటు మద్యం దుకాణాల వ్యాపారులు నిబంధనలతో సంబంధం లేకుండా ఇష్టానుసారంగా రెచ్చిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం ముందుగానే ప్రజాప్రతినిధుల జోక్యాన్ని అడ్డుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు.

ఉమ్మడి జిల్లాకు.. మూడు నామినేటెడ్ పదవులు

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు మూడు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులు లభించాయి. ఈ ముగ్గురు అనివార్య పరిస్థితుల్లో గత ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాల్సిన వారు కావడం గమనార్హం. మూడు పదవులు టిడిపి నేతలకే దక్కాయి. ముగ్గురు కూడా పార్టీ విధేయులుగా మంచి పేరు ఉంది. నామినేటెడ్ పదవులు దక్కిన ముగ్గురిని పలువురు నేతలు, కార్యకర్తలు అభినందించారు.

ఎపిఐఐసి ఛైర్మన్‌గా మంతెన రామరాజు
దరాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి ఛైర్‌పర్సన్‌గా పీతల సుజాత
ఎపి ట్రైకార్ ఛైర్మన్‌గా బొరగం శ్రీనివాసులు

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి మాజీ ఎంఎల్‌ఎ, మండలంలోని కలవపూడి గ్రామానికి చెందిన మంతెన రామరాజుకు ఎపి ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎపిఐఐసి) ఛైర్మన్ పదవి దక్కింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2019 ఎన్నికల్లో అనూహ్యంగా ఆయన టిడిపి తరపున బరిలోకి దిగి గెలుపొందారు. అయితే గత ఎన్నికల్లో టిక్కెట్ ఖరారై నామినేషన్ వేసే దశలో రఘురామకృష్ణంరాజు పోటీ నిమిత్తం టిక్కెట్ వదులుకోవాల్సి వచ్చింది. దీంతో ఆ పార్టీ అధిష్టానం వెంటనే టిడిపి జిల్లా అధ్యక్షుని బాధ్యతలు కట్టబెట్టింది. రామరాజు రఘు రామకృష్ణంరాజు వెన్నంటి ఉండి విజయం కోసం గట్టి కృషి చేశారు. ఈ నేపథ్యంలో రామరాజుకు నామినేటెడ్ పదవి దక్కడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు గోకరాజు శివబాబు, మంతెన పెద నరసింహరాజు, మాజీ సర్పంచులు అడ్డాల శివరామరాజు, కట్రెడ్డి శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి అరేటి వెంకట రత్నప్రసాద్, గుండాబత్తుల నాగేశ్వరరావు, జనసేన మండలాధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు, నేతలు గోకరాజు నాగరాజు, ఒగిరాల రాజేష్, యాళ్ల రవికుమార్ తదితరులు రామరాజుకు అభినందనలు తెలిపారు.



పీతల సుజాత



మంతెన రామరాజు



బొరగం శ్రీనివాస్

చింతలపూడి: మాజీ మంత్రి పీతల సుజాతకు రాష్ట్ర వినియోగదారుల రక్షణ మండలి ఛైర్‌పర్సన్‌గా పీతల సుజాత నియమితులయ్యారు. ఆమె 2004లో తొలిసారి టిడిపి తరపున ఆచంట నుంచి బరిలోకి దిగి ఎంఎల్‌ఎగా గెలుపొందారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. అనంతరం మంత్రిగాను కొంతకాలం బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయురాలైన సుజాత తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చారు. 2019, 2024 ఎన్నికల్లో ఎంఎల్‌ఎ టిక్కెట్ ఆశించినా దక్కలేదు. అయినా ఆమె నిరుత్సాహ పడకుండా టిడిపి గెలుపుకోసం శ్రమించారు. ఈ నేపథ్యంలో సుజాతకు పదవి దక్కడంపై టిడిపి నాయకులు మానేపల్లి రాజారావు, బేతు మహాలక్ష్ముడు, బందెల ఆశీర్వాదం, దార వీరేంద్ర హర్షం వ్యక్తం చేసి ఆమెకు అభినందనలు తెలిపారు.

ట్రైకార్ ఛైర్మన్‌గా బొరగం శ్రీనివాస్

టి.నరసాపురం: గత ఎన్నికల్లో పొత్తు నేపథ్యంలో చివరి నిమిషంలో జనసేనకు పోలవరం సీటు కేటాయించంతో పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చిన టిడిపి నేత బొరగం శ్రీనివాసుకు నామినేటెడ్ పదవి దక్కింది. బొరగానికి ఎపి షెడ్యూల్ తెగల సహకార ఆర్థిక సహకార కార్పొరేషన్ (ట్రైకార్) ఛైర్మన్ పదవి దక్కింది. దీంతో బొరగం అనుయాయుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పోలవరం మండలం చేగొండపల్లి గ్రామానికి చెందిన బొరగం శ్రీనివాసులు ఉపాధ్యాయ వృత్తిలో ఉండగా 2004లో పిఆర్‌పిలో చేరారు. 2009లో పిఆర్‌పి పోలవరం నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం టిడిపి గూటికి చేరి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2019లో టిడిపి తరపున పోలవరం ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేసి మరోసారి ఓటమి పాలయ్యారు. అయినా పార్టీని వీడకుండా నియోజకవర్గ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టి ముందుకు నడిచారు. 2024లో టిక్కెట్ ఖాయమనుకున్న తరుణంలో పొత్తులో భాగంగా పోలవరం సీటు జనసేనకు కేటాయించారు. దీంతో బొరగం అనుయాయులు టిడిపికే సీటు ఇచ్చి టిక్కెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒకానొక దశలో బొరగం పార్టీ మారతారానే చర్చ నడిచింది. అయితే శ్రీనివాస్ మాత్రం అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం అంటూ విధేయత చూపారు. ఈ నేపథ్యంలో బొరగానికి మంచి గౌరవమే దక్కిందని నియోజకవర్గంలో పలువురు నాయకులు చెబుతున్నారు.

ట్రైకార్ ఛైర్మన్‌గా నియమితులైన బొరగం శ్రీనివాస్‌ను తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ, తెలుగు రైతు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వాసిరెడ్డి రామ్మోహన్, పలువురు టిడిపి నాయకులు మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి స్వయంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలోమ నాయకులు గండబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు
బొరగం శ్రీనివాస్

పోలవరం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని మహోన్నత నేతగా నిలిచారని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఎపి ట్రైకార్ ఛైర్మన్ పదవి దక్కడంతో పలువురు నేతలు, కార్యకర్తలు ఆయన నివాసం వద్దకు చేరుకుని శాలువా కప్పి సత్కరించారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రైకార్ ఛైర్మన్ పదవి లభించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

వేలేరుపాడు: స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండలాధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో బొరగంకు నామినేటెడ్ పదవి దక్కడంపై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నేతలు కట్టం రాంబాబు, నూపా శ్రీరాములు, కొమ్మన వెంకటేశ్వర్లు, కరుటూరి రాధాకృష్ణ, చందా కనకారావు, అమరవరపు వెంకన్న, కుక్కునూరి రాంబాబు, భేతి శ్రీను, గోపు పెంటారావు, చిట్టిపోతుల పోసి, కోటిపల్లి ముత్యాలరావు, గొంది నాగేశ్వరరావు, రాయుడు మోహన్‌రావు, శెట్టిపెల్లి కళ్యాణ్, కుక్కునూరి సత్తిపండు పాల్గొన్నారు.

నేడు భీమవరం, చించినాడలో.. ఆర్ఎస్ సంస్మరణ సభలు

ప్రజాశక్తి - భీమవరం

హాజరు కానున్న ప్రముఖులు

సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్‌ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) సంస్మరణ సభ భీమవరంలో బుధవారం నిర్వహించనున్నారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే సభకు ప్రముఖులు హాజరు కానున్నారు. జిల్లాలో సిపిఎం, ప్రజా ఉద్యమాల నిర్మాణంలో ప్రముఖంగా వ్యవహరించిన ఆర్ఎస్ ఈ నెల ఐదో తేదీన తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతోపాటు ముఖ్య నేతలు, వివిధరాజకీయ పక్షాల నేతలు, ప్రజాప్రతినిధులు, సంస్థలు, సంఘాల నాయులు హాజరు కానున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం తెలిపారు.

చించినాడ సభలో పాల్గొనున్న మంత్రి నిమ్మల రామానాయుడు

యలమంచిలి: ఆర్ఎస్ సంతాప సభ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు చించినాడలోని అమరవీరుల స్మారక స్తూపం వద్ద జరగనుంది. ఈ సభలో ముఖ్యవక్తలుగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఇతర నేతలు పాల్గొనున్నారని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు తెలిపారు.

స్వర్ణాంధ్ర-2047 సాధనలో భాగస్వాములవ్వండి

క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయం తెలపండి - కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

స్వర్ణాంధ్ర-2047 కోసం ప్రజలు, విజ్ఞులు, విభిన్న రంగాల్లో విశిష్ట ప్రతిభ చూపే వ్యక్తులు, సంస్థల తరపున ప్రతినిధులు, విద్యార్థులు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇవ్వడం ద్వారా స్వర్ణాంధ్ర సాధనలో పాలుపంచుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. స్మార్ట్ ఫోన్ నుండి.. http://swarnandhra.ap.gov.in/Suggestions లింక్‌తో వచ్చే క్యూఆర్ కోడ్ ద్వారా పాల్గొని ముఖ్యమంత్రి ఫొటోతోపాటు సంతకంతో కూడిన సర్టిఫికెట్ కూడా వస్తుందన్నారు.

క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసే విధానం

రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, మీ పేరు, ఫోన్ నెంబర్, ఇ-మెయిల్, ఇతర వివరాలు పొందుపర్చాల్సి ఉంది. మీ మొబైల్‌కి వచ్చే ఓటిపి నమోదు చేసి, ప్రశ్నావళిలో ఇచ్చిన ప్రతిపాదనలను మీ ఐచ్ఛికం లేక మీ అ బి. (ఎా య ా ని ౖ తెలియజేయాలి. ప్రశ్నావళి పూర్తి చేసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఫొటోతో కూడిన సర్టిఫికెట్ జారీ అవుతుంది. వాటిని డౌన్లోడ్ చేసుకుని ఉచితంగా పొందవచ్చు.



నిల్వ ఆహార పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు

జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో హోటల్స్, బేకరీలు, స్వీట్ షాపుల్లో నిల్వ పదార్థాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. పట్టణంలోని స్పైస్ మ్యాజిక్ రెస్టారెంట్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెస్టారెంట్‌లో పదార్థాల ప్యాకెట్లను స్వయంగా పరిశీలించారు. మటన్ కర్రీ, చిల్లీ పౌడర్ శాంపిల్స్ సేకరించారు. వీటిని ల్యాబ్‌కు పంపుతామని, కల్తీ అని తేలితే రిపోర్టుల ఆధారంగా తగు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. స్వీట్ షాపులు, బేకరీల్లో నిల్వ ఉంచినవి ప్రజలకు అమ్ముతున్నారని తన దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు. స్వీట్స్, బేకరీ ఐటమ్స్ ప్రతి పదార్థంపై తయారు చేసిన తేదీ, ఎక్స్‌పైరీ తేదీ కచ్చితంగా షాపు యజమానులు ప్రదర్శించాలన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి ఎఎస్‌ఆర్.రెడ్డి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

మా ఇళ్లను తొలగించొద్దని వినతి

ఆకివీడు: మా ఇళ్లను తొలగించొద్దంటూ మండలంలోని ఐ.భీమవరం కాలువగట్టు నివాసితులు తహశీల్దార్‌ను కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో నివాసితులు మంగళవారం సాయంత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కొద్దిసేపు ధర్నా చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ ఫరూక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె.తవిటినాయుడు మాట్లాడుతూ గత పది రోజులుగా కాలువ గట్టువాసులను ఇళ్లు ఖాళీ చేయాలని నగర పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారన్నారు. సుమారు 50 సంవత్సరాలు పైబడి ఉంటున్నారని, వారికి ప్రత్యామ్నాయం చూపాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.రాంబాబు, సందక సూరిబాబు, ఉదయ కుమారి, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

స్కూల్‌గేమ్స్‌కు జట్ల ఎంపిక

ప్రజాశక్తి - తణుకు

పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తణుకు నియోజకవర్గంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, యోగా జట్ల ఎంపిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించినట్లు నియోజకవర్గ కోఆర్డినేటర్ సంకు సూర్యనారాయణ తెలిపారు. ఈ పోటీలను తణుకు డివైఇఒ డి.మురళీసత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందని తెలిపారు. బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు దేశం గర్వించదగ్గ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ఈ పోటీలకు తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాల నుండి 380 మంది క్రీడాకారులు హాజరవ్వగా వారిలో ప్రతిభ గల 80 మందిని జిల్లాస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయులు బి.జాన్సన్, టి.వినోద్, ఎం.నాగరాజ్యం, వై.సోమయాజులు, కె.సుబ్బారావు, జి.రవి, ఎన్.అప్పారావు, పి.జయమ్మ, పి.నీలవేణి, టి.తాతారావు, ఎస్.సతీష్‌బాబు, జి.ప్రసాద్, జి.శోభామణి పాల్గొన్నారు.

పాలకొల్లు ప్రాంతంలో భారీ వర్షం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం పడింది. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం నుంచి వాతావరణం ఎండలు మబ్బులతో దోబూచులాడింది. చివరకు వర్షం దంచి కొట్టింది. వర్షంతో పట్టణంలోని డ్రెయిన్లు, రోడ్లు ఏకమై ప్రవహిస్తున్నాయి.

ఆచంట : అల్పపీడన ప్రభావంతో మంగళవారం మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా మేఘావృతమై చిరుజల్లుతో కూడిన వర్షం పడింది. దీంతో అసలే అధ్వానంగా ఉన్న రహదారులు ఈ వర్షానికి మరింత బురదమయంగా మారాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

28న సాఫ్ట్ టెన్నిస్ జిల్లా జట్ల ఎంపిక

వీరవాసరం: విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి అండర్-14, 17 బాల బాలికల సాఫ్ట్ టెన్నిస్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జట్ల ఎంపిక ఈ నెల 28న గణపవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పిఎస్ఎన్.మల్లేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో పాల్గొనే విద్యార్థులు ఎంట్రీ ఫారం, మిడ్ డే మీల్స్, అక్విటెన్స్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. వివరాలకు పద్మావతి పీడీ 6305227671 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

తణుకు: పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పివి.ప్రతాప్ అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అమరవీరుల భవనంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం కె.నాగరత్నం అధ్యక్షతన జరిగింది. తొలుత ఇటీవల చనిపోయిన సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి రుద్రరాజు సత్యనారాయణరాజు చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చర్చించిన అంశాలపై ప్రతాప్ మాట్లాడుతూ పట్టణంలో జనావాసాల దగ్గర గత ప్రభుత్వం పెట్టిన మద్యం షాపులను తొలగించాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చినప్పుడు ఇళ్లు కట్టుకొన్న వారందరికీ ఇంటికి రూ.5 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. పెరుగుతున్న కూరగాయలు, బియ్యం, వంట నూనె, నిత్యావసర ధరలు పేదలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో గార రంగారావు, అడ్డగర్ల అజయకుమారి, గుబ్బల గోపి, పి.దక్షిణామూర్తి, పిఎల్ నర్సింహారావు పాల్గొన్నారు.

తణుకులో2కె రన్

తణుకు: పరిశుభ్రత, పచ్చదనం, దేహధారుడ్యం ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం చిట్టూరి ఇంద్రయ్య మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి తణుకు మున్సిపల్ కార్యాయలం వరకూ 2కె రన్ నిర్వహించారు. తొలుత కలెక్టర్ నాగరాణి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ ఉత్సాహవంతమైన వాతావరణంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో తణుకు పట్టణాన్ని గ్రీన్ సిటీ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నేతలు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలి

జిల్లాలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాలు

ప్రజాశక్తి - ఆచంట

తక్కువ ఖర్చుతో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులు శాస్త్రవేత్తల, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి ఆర్థిక పరిపుష్టి పొందాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. మంగళవారం కరుగోరుమిల్లిలో సచివాలయం వద్ద సర్పంచి అల్లం పద్మావతి అధ్యక్షతన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుకు ఆదాయం పెంచాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయన్నారు. ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారి వై.నూకరాజు, ఇన్‌ఛార్జి వ్యవసాధికారి బి.నాగరాజు, తహశీల్దార్ డి.సుగుణ సంధ్య పాల్గొన్నారు.

పోడూరు మండలం గుమ్ములూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనతరం రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఎడిఎ మాట్లాడుతూ ఎలకల ముందు పంపిణీ పై అవగాహన కల్పించారు.

తాడేపల్లిగూడెం : పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామంలో రైతులతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ పంట కాలానికి అన్ని రకాల ఎరువులు కలిపి 5,293 మెట్రిక్ టన్నులు అవసరం కాగా ప్రస్తుతం 1,423 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయని తెలిపారు. ఎరువుల కొరత లేదని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ దర్శిపర్రు సర్పంచి రైతులు, జనసేన నాయకులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పెనుగొండ : వ్యవసాయంలో ఆశించిన స్థాయిలో దిగుబడి పొందాలంటే వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.స్పందన అన్నారు వడలి, పెనుగొండ గ్రామాల్లో వ్యవసాయ అధికారి స్పందన మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు వి.బాబు రాజేంద్రప్రసాద్, సర్పంచి నక్క శ్యామల సోనీ, కాసాని విజయలక్ష్మి పాల్గొన్నారు.

పాలకోడేరు : సింథటిక్ పైరిథరైడ్స్‌ను వరిలో వినియోగిస్తే దుష్ఫలితాలు వస్తాయని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ మల్లికార్జునరావు సూచించారు. కొండేపూడిలో మంగళవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమన్ని నిర్వహించారు. కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్త మల్లికార్జునరావు, భీమవరం సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి వి.నారాయణరావు పాల్గొని రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేయడంతో పాటు వరి పొలాలు పరిశీలించారు. మండల ఇన్‌ఛార్జి పశు వైద్యాధికారి టి.హేమ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచి చింతపల్లి చిన్న సత్యనారాయణ (చిన్న), గ్రామ వ్యవసాయ సహాయకురాలు, రైతులు పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరులో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. దీంతోపాటు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకులు అడ్డాల పార్వతి రైతులకు తగు సూచనలు చేశారు. సాగు వ్యయాన్ని ఎలా తగ్గించుకోవాలి, అధిక దిగుబడిని సాధించి రైతులు ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలి తదితర విషయాలపై మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.రాజశేఖర్, వ్యవసాయ విస్తరణాధికారి కె.ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆకివీడు : మండలంలో నాలుగు నెలలపాటు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ప్రియాంక తెలిపారు. మంగళవారం మండలంలోని మాదివాడ, సిద్ధాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం డ్రోన్ ద్వారా రైతులు పురుగు మందుల పిచికారీ చేసుకునే విధానాన్ని వివరించి చూపించారు. మత్స్య శాఖ జెడిఎ ఆర్.ప్రసాద్, పశు సంవర్థక శాఖ ఎడిఎ జనార్థనరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి కటారి జయలక్ష్మి, పశు వైద్యురాలు భార్గవి పాల్గొన్నారు.

నరసాపురం : రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ అన్నారు. గొంది గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ఎంఎల్‌ఎ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు పాల్గొన్నారు.

ఉండి : రైతుల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆకివీడు సహాయ వ్యవసాయ సంచాలకులు కెఎస్ఎస్.శ్రీనివాస్ అన్నారు. మహాదేవపట్నంలో వ్యవసాయాధికారి బి.సంధ్య అధ్యక్షతన నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా సర్పంచి వణిమా సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

చేతి వృత్తిదారులను ప్రోత్సహించండి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

చేతి వృత్తి (హ్యాండ్ మేడ్) దారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం అర్బన్ మార్కెట్ నిర్వహిస్తోందని ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాలూకాఫీస్ సెంటర్లో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ దుకాణాలను ఎంఎల్ఎ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని సరుకులను ఆయన కొనుగోలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు తక్కువ ధరకే వస్తువులు రావడంతో పాటు, చేతివృత్తిదారులను ప్రోత్సహించేందుకు ఈ అర్బన్ మార్కెట్ ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మంగళవారమూ నిర్వహించే అర్బన్ మార్కెట్ను తాడేపల్లిగూడెం పరిసర ప్రజలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి రామకృష్ణంరాజు పుట్టినరోజు

గణపవరం: మాజీ మంత్రి ఇందుకూరి రామకృష్ణంరాజు 98వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం పిప్పరలో తన స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామకృష్ణంరాజు మాట్లాడుతూ తన తండ్రి నిర్మించిన పిప్పర జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి స్కూల్ ప్రధానోపాధ్యాయులు పివి.వెంకటేశ్వర్లుకు లక్ష రూపాయల చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్రాజు, ఇందుకూరి నరసింహరాజు, నడపల్లి సుబ్బరాజు శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి సప్త నదీ జలాభిషేకం

కాళ్ల: కాళ్లకూరులో వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 25 నుంచి 28వ తేదీ వరకూ నాలుగు రోజులపాటు సప్తనదీ జలాభిషేకం పూర్వక పవిత్రోత్సవాల పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ఇఒ, మెకా అరుణకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 25న విశ్వక్సేన పూజ, దీక్షాధారణ, అంకురార్పణ, తీర్థసంగ్రహణ, 26న యాగ ఉపాకర్మాదులు, అగ్ని మథనం పూజలు నిర్వహిస్తామన్నారు. 27న పవిత్ర సమర్పణ, మంగళశాసనలు, విశేష హోమాలు, పూర్ణాహుతి జరుగుతాయన్నారు. 28న అష్టోత్తర, శత కలశార్చన, సప్తనదీ జలాభిషేకం, స్వామి వారికి శాంతి కళ్యాణం జరిపిస్తామని వివరించారు.

మంతెనకు నామినేటెడ్ పదవి పట్ల హర్షం

పెనుమంట్ర : మాజీ ఎంఎల్ఎ మంతెన రామరాజుకు ఎపిఐఐసి నామినేటెడ్ ఛైర్మన్ పదవి కేటాయించడంపై పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. హర్షం వ్యక్తం చేసిన వారిలో టిడిపి నాయకులు తమనంపూడి శ్రీనివాసరెడ్డి (మార్టేరు), వీరవల్లి సత్యనారాయణ, చింతపల్లి రామకృష్ణ (పాలమూరు) ఉన్నారు

నేడు గూడెంలో 5కె రన్

తాడేపల్లిగూడెం: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 7.00 గంటలకు 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఇన్ఛార్జి మున్సిపల్ కమిషనర్ ఎం.మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5కె రన్ స్థానిక ఎవిఎస్.రంగారావు జంక్షన్ నుంచి జయలక్ష్మి థియేటర్ వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, పట్టణ ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గర్భిణులు అంగన్వాడీల సేవలు వినియోగించుకోవాలి

గణపవరం: గ్రామంలో గర్భిణులు ఐసిడిఎస్ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మంగళవారం సిహెచ్ అగ్రహారంలో గర్భిణులకు జరిగిన సీమంతాల కార్యక్రమంలో పాల్గొని వారికి పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో పిప్పర సెక్టార్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గాభావాని, ఎడబ్ల్యుడబ్ల్యు శ్రీదేవి ఎం.సాయమ్మ మేరీ, రత్నకుమారి పాల్గొన్నారు.

మహిళా పారిశ్రామిక వేత్తలకు ముగిసిన శిక్షణ

పాలకొల్లు : ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు శిక్షణ తరగతులను 5 రోజులు పాటు పాలకొల్లు డిఎన్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ముగింపు సభలో కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ ఈ శిక్షణలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు కావడానికి కావాల్సిన మెలకువలు, వ్యాపార నిర్వహణ శక్తి సామర్థ్యాల గురించి వివరించారు. మహిళలు వ్యాపారంలో రాణించడానికి కావాల్సిన రుణ సౌకర్యాలు ముఖ్యంగా ముద్ర లోన్స్, అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ లోన్స్ వంటి సదుపాయాలు ఉన్నాయని చెప్పారు. మరో అతిథిగా ఐఎల్ఒ మాస్టర్ శిక్షకుడు పుల్లూరు హేమాద్రి విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహవంతులైన మహిళలు 30 మంది పాల్గొన్నారు.

సేవతోనే సంతృప్తి

తణుకు : జాతీయ సేవా పథకం ద్వారా యువతలో సామాజిక చైతన్యం, సామాజిక స్పృహ ఏర్పడుతుందని, తద్వారా యువతలో నాయకత్వ లక్షణాలు ఏర్పడతాయని ఎస్కెఎస్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యుఎల్ సుందరీబాయ్ అన్నారు. గురువారం కళాశాల ఆవరణలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుందరీబాయ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అనేక విషయాల పట్ల అవగాహన కల్పించడంలో ఎన్ఎస్ఎస్ ముఖ్యపాత్ర వహిస్తోందన్నారు. సేవ ద్వారా ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు విజయవంతంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామర్గా పనిచేసిన రసాయన శాస్త్ర అధ్యాపకురాలు జి.రమ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కెవి.శ్యామలాదేవి, సిహెచ్.రమేష్బాబు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

కాళ్ల: జిల్లాలో నాయకులు, కార్యకర్తలందరినీ కలుపుకొని కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని డిసిసి అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు అన్నారు. మంగళవారం కాళ్లకూరులో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు ఆధ్వర్యంలో ఉండి నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరికుమార్రాజు మాట్లాడుతూ తనపై కాంగ్రెస్ అధిష్టానం జిల్లా పార్టీ బాధ్యత అప్పగించిందన్నారు. దేశంలో అతిపెద్ద చరిత్ర గల పార్టీ అని పేర్కొన్నారు. విధేయుడిగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. డిసిసి అధ్యక్షులుగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు కర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, షర్మిల, ఇందుకు సహకరించిన మిగతా సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోము నాగకేశవ, మండల అధ్యక్షులు కొల్లి సత్య శ్రీనివాస్, నాయకులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అనంతరం హరికుమార్రాజును సత్కరించారు.

వైసిపి హయాంలో అభివృద్ధి శూన్యం : పితాని

ఆచంట: సంక్షోభంలోనూ సంక్షేమం అందించిన ఘనత సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కే సాధ్యమని ఆచంట నియోజకవర్గ ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం కరుగోరుమిల్లిలో 'ఇది మంచి ప్రభుత్వం' ప్రజా వేదిక కార్యక్రమం సర్పంచి అల్లం పద్మావతి అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో వైసిపి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉప్పలపాటి సురేష్బాబు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, తహశీల్దార్ డి.సుగుణసంధ్య పాల్గొన్నారు.

శ్రీమురహరికి కన్నీటి వీడ్కోలు

వీరవాసరం: తమ బిడ్డ చనిపోయినా మరో నలుగురుకి అవయవదానం చేయడానికి ముందుకొచ్చిన పోలిశెట్టి సుబ్రహ్మణ్యం, నాగపుష్ప దంపతుల త్యాగాన్ని శ్లాఘిస్తూ తాను చనిపోతూ మరికొంత మందికి ప్రాణదాత అయిన పోలిశెట్టి రేవంత్ శ్రీమురహరికి కన్నీటి పర్యంతంతో మండల ప్రజలు వీడ్కోలు పలికారు. ఇటీవల తుని సమీపంలో ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన శ్రీమురహరి భౌతికకాయం మంగళవారం స్వగ్రామం చేరుకుంది. శ్రీమురహరి పార్థివదేహం రాకను తెలుసుకున్న వీరవాసరం, తోకలపూడి పరసర గ్రామాలకు చెందిన విద్యార్థులు, సాధారణ పౌరులు, జెడ్పిటిసి గుండా జయప్రకాష్నాయుడు, కెవిఎల్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బండి శ్రీనివాసరావు, సీరాపు లక్ష్మీనారాయణ, కార్మికులు, జనసేన నాయకులు వీరవాసరం పొలిమేరకు చేరుకున్నారు. అక్కడ నుండి డివైన్మెర్సీ, ఎస్ఎంబిటిఎవి అండ్ ఎస్ఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు శ్రీమురహరికి వీడ్కోలు పలికారు. కాకినాడ నుండి రాజోలు, పాలకొల్లు మీదుగా తోకలపూడి చేరుకున్న శ్రీమురహరి భౌతికకాయాన్ని స్వగ్రామంలో తన ఇంటి వద్ద కొద్దిసేపు ప్రజల సందర్శనార్థం ఉంచిన తరువాత అంత్యక్రియలు నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

తాడేపల్లిగూడెం: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఇన్ఛార్జి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ జాతీయ సేవా పథకంలో భాగంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్, తాడేపల్లిగూడెం ఆర్టిసితో కలిసి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, మున్సిపల్ అధికారులు, ఆర్టిసి సిబ్బంది కలిసి బస్ స్టాండ్ పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతన్నారు. పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచేందుకు గాను ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని శశి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ అఫైర్స్ టి.సుబ్రహ్మణ్యం, ఆత్మబంధువు ఫౌండేషన్ ప్రతినిధులు ఉషా కిరణ్, మున్సిపాల్టీ, ఆర్టిసి సిబ్బంది, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారిని శశి ఇంజినీరింగ్ కాలేజీ ఛైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ, వైస్ ఛైర్మన్ మేకా నరేంద్రకృష్ణ అభినందించారు. ఎయిర్ స్ట్రిప్ వాకర్స్ అసోసియేషన్ వార్షికోత్సవం సందర్భంగా సైక్లింగ్, షార్ట్ పుట్ పోటీలను ఇన్ఛార్జి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో కప్పల నరసింహమూర్తి, పూర్వ అధ్యక్షులు రాగిరెడ్డి నాగ వరప్రసాద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విద్యకు మానవత ప్రాధాన్యం అభినందనీయం

ప్రజాశక్తి - తణుకు

మానవత సమాజానికి ఎన్నో సేవలందిస్తోందని, సంస్థ విద్యకు ఇంత ప్రాధాన్యతివ్వడం అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి, జోన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డి.మురళీ సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక రోటరీ క్లబ్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మానవత కెరీర్ గైడెన్స్ కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన విజయీభవ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీసత్యనారాయణ మాట్లాడుతూ విజయీభవ కరపత్రం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఇటువంటి కరపత్రాన్ని రూపొందించిన వారందరికీ అభినందనలు తెలిపారు. రాష్ట్ర కన్వీనర్, విస్తరణ, అభివృద్ధి కమిటీ ఉమ్మడి జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ ఛైర్మన్ కోడూరి రాధాపుష్పవతి మాట్లాడారు. పిల్లలకు అవసరమైన గైడెన్స్ ఇవ్వడంలో నిపుణులైన వారిని కమిటీగా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం జిల్లా శాంతి ర్యాలీ కమిటీ ఛైర్మన్, తణుకు మండల అధ్యక్షురాలు కటారి శారదాదేవిని మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఎస్వి.సతీష్బాబు, తణుకు మండల కన్వీనర్ ఆనందం మస్తాన్రావు, బొల్లం రామకాశి, అక్కిన కాశీవిశ్వనాథం, కంచర్ల రాజరాజేశ్వరరావు పాల్గొన్నారు.

వరద బాధితులకు విద్యార్థుల విరాళాల సేకరణ

ప్రజాశక్తి - కాళ్ల

విజయవాడ వరద బాధితులకు మాలవానితిప్ప హైస్కూల్ విద్యార్థులు గ్రామస్తుల నుంచి విరాళాలు సేకరించి సిఎం సహాయనిధికి డిఇఒ నాగమణి ద్వారా జిల్లా కలెక్టర్ నాగరాణికి మంగళవారం అందజేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శ్రీనివాసరాజు తెలిపారు. తమ విద్యార్థులు గ్రామస్తుల నుంచి రూ.25,825 విరాళాలు సేకరించారని తెలిపారు. విద్యార్థులను గ్రామ సర్పంచి సాగిరాజు సుబ్బరాజు, మాజీ సర్పంచి మంతెన వెంకట్రాజు, పాఠశాల ఉపాధ్యాయుడు పి.ఎ.స్వామి, విద్యా కమిటీ ఛైర్మన్ బొడ్డు చిరంజీవి అభినందించారు.

చిన్నపిల్లల ఉచిత గుండె వైద్య శిబిరం

భీమవరం టౌన్: చిన్నపిల్లల హార్ట్ మెడికల్ క్యాంపు మంగళవారం మెంటేవారితోట సుందరయ్య భవనం వద్ద వసుధ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించినట్లు అల్లూరి సీతారామరాజు భగత్సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్టు ఛైర్మన్ బి.బలరాం తెలిపారు. ఈ క్యాంపులో పిడాయాట్రిక్ గుండె వైద్యనిపుణులు విక్రమ్ పాల్గొని పిల్లలకు ఉచితంగా 2డి ఎకో పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపు ప్రారంభం నుంచి ఇప్పటివరకూ 50 మంది చిన్నపిల్లలు గుండె శస్త్రచికిత్సలు చేయించుకున్నట్లు తెలిపారు. అక్టోబర్ 22వ తేదీ సాయంత్రం 5 గంటలకు జరిగే మెడికల్ క్యాంప్ను వినియోగించుకోవాలని వసుధ ఫౌండేషన్ భీమవరం ఇన్ఛార్జి ఇందుకూరి ప్రసాదరాజు అన్నారు. సుందరయ్య భవనంలో రెగ్యులర్గా ఉచితంగా ఎంబిబిఎస్ డాక్టర్చే హెల్త్ చెకప్, వైద్యసేవలు, బిపి, షుగరు, ఇతర రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

వైఎన్లో ఎన్ఎస్ఎస్ దినోత్సవ వేడుకలు

నరసాపురం: వైఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి నరసాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఎం.అంజయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అంటేనే సామాజిక సేవకు పెట్టింది పేరన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెంబరు. 39/2014

బిట్వీన్:
మండపాటి శ్రీనివాసరెడ్డి ...... వాది
అండ్
మండపాటి బాలకృష్ణారెడ్డి అండ్ అదర్స్
..... ప్రతివాదులు

టు,
1, దొడ్డా శ్రీనివాసరెడ్డి సన్నాఫ్ లేటు గణపతిరెడ్డి, హిందువు, వయసు 40 సంవత్సరాలు, సామంత నగర్, నూజి వీడు పోస్ట్ అండ్ మండలం, ఏలూరు జిల్లా .
2, దొడ్డా సత్యనారాయణరెడ్డి సన్నాఫ్ లేటు గణపతి రెడ్డి, హిందువు, వయసు 38 సంవత్సరాలు, సామంత నగర్, నూజివీడు పోస్ట్ & మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబరు దావాలో వాది, మీపై మిగిలిన ప్రతివాదులపై దావా షెడ్యూలు దాఖల ఆస్తిని రిజిష్టరు చేయించు కొనుటకు స్పెసిఫిక్ ఫర్ ప్పారే మెన్సు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో 27-09-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కోవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమ ర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

తిరువూరు
చింతల వెంకటరెడ్డి
అడ్వకేట్,
సెల్.94407 64148
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

ఏలూరుపాడులో 144 సెక్షన్ విధింపు

కాళ్ల : ఏలూరుపాడులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించినట్లు ఇన్ఛార్జి తహశీల్దార్ నాగార్జున, ఎస్ఐ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు.

పాస్పోర్టు పోయినది

సఖినేటిపల్లి నవీన్ బాబు, తండ్రి: మార్టిన్ రాజు, పశ్చిమగోదావరి జిల్లా, భట్లమగుటూరు, పెనుమంట్ర మండలం, అను నేను నాయొక్క పాస్పోర్ట్ పడిపోయినది. మా యింటివద్ద నుండి జిరాక్స్ సెంటర్కి వెలుతుంటే మార్గమధ్యలో నాయొక్క పాస్పోర్ట్ నెం: **S8825314** గల పాస్పోర్ట్ పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్కు తెలియజేయగలరు.

సఖినేటిపల్లి నవీన్ బాబు
S/o. మార్టిన్ రాజు
భట్లమగుటూరు,
పెనుమంట్ర మండలం, ప॥గో॥జిల్లా
సెల్: 97054 02309

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 239/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కొండేటి సరస్వతి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కొండేటి సరస్వతి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 26-7-15, 19వ బ్లాక్, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 30-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 120/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేముల ఉష అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల ఉష, S/o. రామారావు, డోర్ నెం. 2-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్విని కుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 117/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
మిద్దె సీత అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మిద్దె సీత, W/o. రంగారావు, డోర్ నెం. 2-31, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సుర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డొర్ నెం. 4-109, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 30-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 131/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
ఆరేపల్లి నటరాజన్ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి నటరాజన్, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: ఆరేపల్లి రాధ, W/o. నటరాజన్, డొర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 343/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
కొండేటి చంద్రశేఖర్ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కొండేటి చంద్రశేఖర్, S/o. వెంకట నారాయణ, డోర్ నెం. 3-107, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డొర్ నెం. 2-23, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 123/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
తొంటా భవాని అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తొంటా భవాని, W/o. చక్రవర్తి, డోర్ నెం. 3-76, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల శ్రీనివాసు, S/o. భాస్కరరావు, డొర్ నెం. 4వ బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 30-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 317/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
ఆరేపల్లి ఉదయలక్ష్మి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి ఉదయలక్ష్మి, W/o. కృష్ణరామమోహనరావు, డోర్ నెం. 3-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల శ్రీనివాసు, S/o. భాస్కరరావు, డొర్ నెం. 3-218, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 327/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
తొంటా జ్యోతిలక్ష్మి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: తొంటా జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 2-511, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, కొంతేరుశివారు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: తొంటా శ్రీనివాసరావు, S/o. రామరావు, డొర్ నెం. 2-511, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, కొంతేరుశివారు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 123/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేముల చిరంజీవి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల చిరంజీవి, S/o. సూరన్న, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం-534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సుబ్బలక్ష్మి, W/o. చిరంజీవి, డొర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం-534268, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 77/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
వేముల వర్ధనరావు అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డొర్ నెం. 2-11/ఎ, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. కొంతేరు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 30-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 169/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది
అండ్
మిద్దే రవీంద్రకుమార్ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మిద్దే రవీంద్రకుమార్, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 2-26, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల జయరాజు, S/o. ఎర్రయ్య, డొర్ నెం. 4-125, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 27-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 24-09-2024 ఫోన్: 08814-274628

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.2/2023, O.S.No.375/2021

బిట్వీన్:
సలాది మూర్తి రాజు ...డి. హెచ్.ఆర్ /వాది
VS
1) బొమ్ములు రామభద్రరావు (డైడ్: 09-04-2023)
2) బొమ్ముల సుజాత & 2 అదర్స్
...జె.డి.ఆర్స్ 2 టు 4/ రెస్పాండెంట్స్ 2 టు 4

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో 2వ జె.డి.ఆర్. అయిన బొమ్ముల సుజాత, భర్త: లేటు రామభద్రరావు, స్త్రీ, 37 సం॥లు, గృహిణి, డో.నెం.2-43, ఫ్లాట్ నెం.20, ఆర్.సి.సి. బిల్డింగు, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లిగూడెం మండలం వారు, 3వ జె.డి.ఆర్. అయిన బొమ్ముల నాగసాయి శ్రీవెంకటరామారావు, తండ్రి: లేటు రామభద్రరావు, 21 సం॥లు, స్టూడెంట్, డో.నెం.2-43, ఫ్లాట్ నెం.20, ఆర్.సి.సి. బిల్డింగు, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లిగూడెం మండలం వారు, 4వ జె.డి.ఆర్. అయిన బొమ్ముల మోక్షిత వెంకట శ్రీలక్ష్మి, తండ్రి: లేటు రామభద్రరావు, 19 సం॥లు, స్టూడెంట్, డో.నెం.2-43, ఫ్లాట్ నెం.20, ఆర్.సి.సి. బిల్డింగు, కుంచనపల్లి గ్రామం, తాడేపల్లిగూడెం మండలం వారు కోర్టు నుండి నోటీసులు వచ్చిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయించగలందులకు, శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసినందున, 2 టు 4 జె.డి.ఆర్స్ ఈ పత్రికా ప్రకటన ద్వారా పైన తెల్పిన కోర్టుకు **ది.16-10-2024వ తేదీన స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర్చుకోగలరు.** అట్లు గాని ఎడల మీరు అనగా 2 టు 4 జె.డి.ఆర్స్ పైన తెల్పిన కోర్టు ద్వారా వారి పరోక్షంగా తీర్మానించబడుదురని ఇందుమూలముగా మీకు తెలియపర్చడమైనది.

//శ్రీ కోర్టు వారి ఆర్డరుతో//

ఎస్.ఎన్.తాజుద్దీన్ బాబా,
డి. హెచ్.ఆర్. /వాది తరపు న్యాయవాది,
తాడేపల్లిగూడెం. తాడేపల్లిగూడెం.
23-09-24. సెల్: 9949014216